


2025 రౌండప్

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 83 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం 30 డిసెంబర్ 2025

- వికసిత భారత్ దిశగా భారత్ పరుగులు
- మోదీ 3.0 పాలనలో రికార్డుల సంవత్సరం
- ఆర్థిక వ్యవస్థలో 4వ స్థానానికి భారత్
- మౌలిక వసతులు,
- అంతరిక్షం, సంక్షేమంలో అద్భుత ప్రగతి

# విశ్వగురువుగా భారత్





అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ హైద్రాబాద్ :
2025 సంవత్సరం భారత చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. 'వికసిత భారత్ - 2047' లక్ష్యంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది అనేక సంచలన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, అమలులోనూ రికార్డులను సృష్టించింది. ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతుంటే, భారత్ మాత్రం 6.8 శాతం జీడీపీ వృద్ధి రేటుతో ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది.ప్రపంచ వేదికపై భారత్ గర్జన ఈ ఏడాది భారత్ బ్రిటన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది.ఏప్రిల్ 2025లో జీఎస్టీ వసూళ్లు ఆల్‌టైమ్ హై రికార్డును నమోదు చేశాయి.ఎఫ్.డి.ఐ దేశంలోకి విదేశీ పెట్టుబడులు %వి%1.05 ట్రిలియన్లకు చేరాయి. యూపీఐ లావాదేవీలు గ్లోబల్ రియల్ టైమ్ పేమెంట్లలో 49 శాతం వాటాను కైవసం చేసుకున్నాయి. గగనాన 'గగన్‌యాన్'2025లో అంతరిక్ష రంగంలో భారత్ తన సత్తా చాటింది. మానవ సహిత అంతరిక్ష యాత్రకు సంబంధించి కీలక పరీక్షలు విజయవంతమయ్యాయి. ఇస్రో శాస్త్రవేత్తల కృషికి అంతర్జాతీయంగా ప్రశంసలు దక్కాయి.దేశవ్యాప్తంగా 5 లక్షలకు పైగా 5 జీ టవర్ల ఏర్పాటు పూర్తయింది. స్వదేశీ 4 జీ టెక్నాలజీతో భారత్ టెలికాం రంగంలో స్వయం సమృద్ధి సాధించింది.

2

# పునర్నిర్మాణ పథంలో ఆంధ్రప్రదేశ్

- సంక్షేమం, అభివృద్ధి మేళవింపుతో సాగిన ఏడాది






అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2025లో సరికొత్త జవజీవాలను పుంజుకుంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో పాలన సాగించిన మొదటి ఏడాది కావడంతో, రాష్ట్ర ముఖచిత్రం గణనీయంగా మారింది. రాజధాని అమరావతి పనులు పరుగులు పెట్టడం, పోలవరం ప్రాజెక్టు 88 శాతం పూర్తి కావడం, మరియు 'సూపర్ సిక్స్' పథకాల సమర్థ అమలుతో ఈ ఏడాది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోనుంది.

**అమరావతి కలల రాజధాని సాకారం దిశగా..**

గడిచిన ఏడాది కాలంలో అమరావతిలో నిర్మాణ పనులు మునుపెన్నడూ లేనంత వేగంగా సాగాయి.ప్రపంచ బ్యాంక్ సహకారంతో ప్రపంచ బ్యాంక్ మరియు ఏడీబీ నుండి అందిన ఆర్థిక సహాయంతో రాజధాని పనులు ఊపందుకున్నాయి.హైకోర్టు, అసెంబ్లీ మరియు సెక్రటేరియట్ టవర్ల నిర్మాణం ఐకానిక్ భవనాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల డిసెంబర్‌లో హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభం కావడం ఒక కీలక ఘట్టం.190 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న అమరావతి ఆర్ఆర్ (వోఆర్ఆర్)ఔటర్ రింగ్ రోడ్డు పనులు పారిశ్రామిక మరియు రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఊపిరి పోశాయి.

2

# తెలంగాణ 'విజయ' కేతనం




అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/హైదరాబాద్ :తెలంగాణ చరిత్రలో 2025 ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. కేవలం రెండేళ్ల స్వల్ప కాలంలోనే పాలనలో తనదైన ముద్ర వేస్తూ, అటు అభివృద్ధిని.. ఇటు సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దూసుకుపోయింది. 'ఫ్యూచర్ సిటీ' నుంచి 'మహాలక్ష్మి' వరకు, 'రైతు భరోసా' నుంచి 'తెలంగాణ రైజింగ్ సమ్మిట్' వరకు రాష్ట్రం సాధించిన ప్రగతిపై ప్రత్యేక వార్షిక కథనం.

- 2025 ప్రగతి ప్రస్థానంలో ప్రజాపాలన మార్కు
- కోటి ఆశలు.. లక్ష కోట్ల పెట్టుబడులు..
- సంక్షేమ పథకాలతో పేదల గడపకు చేరిన ప్రభుత్వం

2

## ఆర్థిక ప్రయోజనాల కోసమే

# జీహెచ్ఎంసీ విభజనకు కుట్ర

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 'పాత బాస్', ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును ప్రసన్నం చేసుకునేందుకే పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మాజీ సీఎం కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే భయంతో పాటు, చంద్రబాబుకు ఆగ్రహం కలుగుతుందనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి పనులను ముందుకు సాగనీయడం లేదని ఆయన విమర్శించారు.సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, పాలమూరు ప్రాజెక్టుకు కేవలం 45 టీఎంసీల కేటాయింపులను అంగీకరించడం రాష్ట్రానికి నష్టదాయకమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు అంగీకరించిందని, దాని ఆధారంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కోరిందని గుర్తుచేశారు. కేసీఆర్ చిత్తశుద్ధి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిందని, దానిపై ఎన్ని విచారణలు జరిపినా రాజకీయంగా తమకు నష్టం లేదని, నీళ్లు ఇచ్చిందెవరో ప్రజలకు తెలుసని అన్నారు.ఆర్థిక ప్రయోజనాల కోసమే, మర్చంట్ బ్యాంకర్లు, బ్రోకర్ల సలహాతో జీహెచ్ఎంసీని మూడు భాగాలుగా విభజించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని, అసెంబ్లీలో చర్చిస్తామని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై స్పందిస్తూ, నిఘా వ్యవస్థలు నెహ్రూ కాలం నుంచి ఉన్నాయని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ కావడం లేదని సీఎం కచ్చితంగా చెప్పగలరా అని ప్రశ్నించారు.సిట్‌లు, విచారణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ పాలనపై ప్రజా తీర్పు అని, రెండేళ్లలోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆయన వ్యాఖ్యానించారు



# విశ్వగురువుగా భారత్

**మౌలిక సదుపాయాలు: ఆధునిక భారత్ ఆవిష్కరణ**

22 రాష్ట్రాల్లో బ్రాడ్ గేజ్ విద్యుదీకరణ 100 శాతం పూర్తయింది. వందే భారత్ రైళ్ల సంఖ్య 400 దాటింది.రోజుకు 34 కిలోమీటర్ల వేగంతో జాతీయ రహదారుల నిర్మాణం జరిగి రికార్డు సృష్టించింది. దేశంలోనే మొదటి వర్టికల్ లిఫ్ట్ సముద్ర బ్రిడ్జ్ (పాంబన్ బ్రిడ్జ్) ప్రారంభం మౌలిక వసతుల రంగంలో ఒక అద్భుతం.సామాన్యుడి చెంతకు పాలన ఆయుష్మాన్ భారత్ 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ రూ. 5 లక్షల ఉచిత ఆరోగ్య బీమాను వర్తింపజేస్తూ తీసుకున్న నిర్ణయం కోట్లాది కుటుంబాల్లో వెలుగులు నింపింది.'పీఎం వికసిత భారత్ రోజ్‌గార్ యోజన' ద్వారా దాదాపు 3.5 కోట్ల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయి. పీఎం కిసాన్ నిధి ద్వారా కోట్లాది మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ నిరంతరాయంగా సాగింది.

**2025 లో టాప్ హైలైట్స్**

**1.ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్.**

**2.రక్షణ రూ. 4.30 లక్షల కోట్ల రక్షణ కొనుగోళ్లకు ఆమోదం (మేక్ ఇన్ ఇండియా).**

**3.ఆరోగ్యం వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ ఉచిత బీమా వర్తింపు.**

**రైల్వేలు 100 శాతం విద్యుదీకరణ దిశగా 22 రాష్ట్రాల ప్రయాణం.**

**4.సంస్కృతి ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా, అయోధ్య ధ్వజారోహణ వేడుకలు.**

మొత్తంగా 2025 సంవత్సరం భారత్‌ను ఒక శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించింది. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ 'వసుధైక కుటుంబం' అన్న నినాదంతో ప్రపంచ శాంతికి, అభివృద్ధికి వారధిగా నిలిచింది.

# తెలంగాణ 'విజయ' కేతనం

**పెట్టుబడుల వెల్లువ..రూ. 5.75 లక్షల కోట్ల రికార్డు**

డిసెంబర్‌లో నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' రాష్ట్ర ముఖచిత్రాన్నే మార్చేసింది.రికార్డు స్థాయి ఒప్పందాలు తో ప్రపంచ దిగ్గజ సంస్థలతో ఏకంగా రూ.5.75 లక్షల కోట్ల విలువైన 50కి పైగా ఒప్పందాలు కుదిరాయి.విజన్ 2047 ద్వారా తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ప్రపంచ వేదికపై ఆవిష్కరించింది.ఏఐ సిటీతో భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌కు పునాదులు పడ్డాయి.

**సంక్షేమ పథకాలు**

ఆరు గ్యారెంటీలే ఊపిరిగా

ప్రజాపాలనలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ముందంజలో నిలిచింది.

ఇందిరమ్మ ఇండ్లు తో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఒక్కో నియోజకవర్గానికి కనీసం 3,500 ఇళ్లను కేటాయిస్తూ పేదల సొంతింటి కల సాకారం చేశారు.రైతు భరోసా, రుణమాఫీ ద్వారా వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తూ రూ. 2 లక్షల రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసి, కొత్తగా రైతు భరోసా నిధులను విడుదల చేశారు.మహాలక్ష్మి పథకం తో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ద్వారా కోట్లాది మందికి లబ్ధి చేకూరింది.

**విద్యా రంగంలో విప్లవం**

యంగ్ ఇండియా స్కూల్స్ ద్వారా

విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయాలు తీసుకుంది.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం వేగంగా సాగుతోంది.స్కిల్ యూనివర్సిటీ తో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ మొదటి బ్యాచ్ కోర్సులను ప్రారంభించింది.

**మౌలిక సదుపాయాలు - మారుతున్న నగరం**

మెట్రో విస్తరణతో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ మరియు పాతబస్తీ మెట్రో పనుల్లో పురోగతి కనిపించింది.మూసీ పునరుజ్జీవం తో లండన్ థేమ్స్ నది తరహాలో మూసీ నది ప్రక్షాళన మరియు రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది.

రీజినల్ రింగ్ రోడ్డు ద్వారా ఉత్తర తెలంగాణ మరియు దక్షిణ తెలంగాణను అనుసంధానించే ఆర్ఆర్ఆర్ పనుల కోసం భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుంది.ఆర్థిక సంస్కరణలు ద్వారా అప్పుల భారం నుంచి ఉపశమనం.గత ప్రభుత్వ హయాంలో చేసిన భారీ వడ్డీల అప్పులను తగ్గించేందుకు ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసింది. కేంద్ర ప్రభుత్వ అనుమతితో రూ.26,103 కోట్ల అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణాలకు మార్చి, రాష్ట్ర ఖజానాపై భారాన్ని తగ్గించింది.

తెలంగాణను ప్రపంచ పటంలో నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే మా లక్ష్యం. 2025లో వేసిన పునాదులు రాబోయే దశాబ్ద కాలానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయి అని రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రస్తావించారు.వచ్చే ఏడాది (2026)లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు మరియు కొత్త రేషన్ కార్డుల పంపిణీతో ప్రభుత్వం మరింత ఉత్సాహంగా అడుగులు వేయనుంది. 2026 నాటికి మెట్రో పనులు పూర్తి చేయడం, ఐటీ ఎగుమతుల్లో అగ్రస్థానానికి చేరడం తెలంగాణ లక్ష్యం.

# పునర్నిర్మాణ పథంలో ఆంధ్రప్రదేశ్

**సూపర్ సిక్స్ పథకాలతో గడపగడపకూ లబ్ధి**

ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం సంక్షేమ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది.అన్నదాత సుఖీభవ ద్వారా పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతుకూ ఏడాదికి రూ. 20,000 ఆర్థిక సాయం అందించారు.తల్లికి వందనం ద్వారా పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ. 15,000 జమ చేసి విద్యా రంగానికి పెద్దపీట వేశారు.దీపం 2.0 ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ విజయవంతంగా అమలవుతోంది.

పెన్షన్ల పెంపు ద్వారా వృద్ధులకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000 పెన్షన్ పంపిణీ పేదల జీవితాల్లో వెలుగులు నింపింది.

**విశాఖలో పెట్టుబడుల జాతర - లక్షలాది ఉద్యోగాలు**

నవంబర్ 2025లో విశాఖపట్నంలో నిర్వహించిన పార్టనర్‌షిప్ సమ్మిట్ రాష్ట్రానికి పెట్టుబడుల స్వర్గధామంగా మార్చింది.రికార్డు స్థాయిలో ఏంవోయూఎస్ దాదాపు రూ. 13.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 16 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.గ్లోబల్ హబ్స్ గూగుల్ తన భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు రాగా, రిలయన్స్ రూ. 93,000 కోట్లతో ఏఐ కేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.

**2025 కీలక గణాంకాలు**

**1.రాష్ట్ర బడ్జెట్ 2025-26 రూ. 3.22 లక్షల కోట్లు**

**2.పోలవరం పురోగతి 88 శాతం పూర్తి (డిసెంబర్ నాటికి)**

**3.వ్యవసాయ కేటాయింపులు రూ. 48,000 కోట్లు**

**4.భోగాపురం ఎయిర్‌పోర్ట్ 90 శాతం పనులు పూర్తి**

**5.పెట్టుబడుల ప్రతిపాదనలు రూ. 13.2 లక్షల కోట్లు.**

ఆంధ్రప్రదేశ్ 2025లో స్థిరమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. పారిశ్రామిక రంగంలో 6.71 శాతం, సేవా రంగంలో 11.7 శాతం వృద్ధి సాధించడం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోంది. 2026 నాటికి పోలవరం కుడి కాల్వ ద్వారా సాగునీరు అందించడం మరియు భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను అందుబాటులోకి తేవడమే తదుపరి లక్ష్యాలని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది.శతాబ్దపు కల అయిన అమరావతి మరియు పోలవరం నెరవేరుతున్న వేళ, ఆంధ్రప్రదేశ్ భారతదేశానికే అభివృద్ధి నమూనాగా మారుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 8 వార్డు పోతరాజుపల్లి పెంతేకోస్తూ ఫిలదేల్ఫియా చర్చిలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**మాజీ సర్పంచ్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ**

**ఫాస్టర్ బెన్నీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు**





అక్షర విజేత మాసాయిపేట

తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 8వ వార్డు పోతరాజుపల్లి పెంతే కోస్ట్ ఫీలదేలిపియా పార్థనా మందిరంలో సోమవారం ఉదయం ఫాస్టర్ ఫాదర్ బెన్నీ శ్రీలత ల ఆధ్వర్యంలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పోతరాజుపల్లి పెంతేకొస్తూ ఫిలదేల్ఫియా చర్చిలో మాజీ సర్పంచ్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఫాస్టర్ బెన్నీ శ్రీలత ఆధ్వర్యంలో బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గురించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ బెన్నీ మాట్లాడుతూ సంఘ సేవకులు బుడ్డ భాగ్యరాజ్ ఆయురారోగ్యాలతో ఆర్థికంగా దిన దినాభివృద్ధి చెంది మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని దీవిస్తూ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ తోపాటు లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, తిరుపతి,ప్రముఖ రాజకీయ నాయకులు, మాజీ సర్పంచ్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### -ఏసీపీ విజయ్ కుమార్




అక్షర విజేత, చొప్పదండి:

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఏసీపీ విజయ్ కుమార్ కోరారు.డిసెంబర్ 31న ప్రజలు అత్యవసర సమయంలో మాత్రమే బయటకు రావాలని అనవసరంగా బయటకు రావద్దని అన్నారు.యువత త్రిబుల్ రైడింగ్ చేయరాదని, బహిరంగ ప్రదేశాల్లో కేక్ లు కట్ చేయడం నిషేదమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఇంట్లో కుటుంబ సభ్యులు మధ్య వేడుకలు జరుపుకోవాలని సూచించారు.సీపీ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో నాలుగు పోలీస్ టీం లు పనిచేస్తాయని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఎంఆర్ఓ కార్యాలయంలో ఘనంగా అధికారుల సన్మానం.



అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని భూతాయి కే గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్‌ల సమక్షంలో ఎంఆర్ఓ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్న మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ), ఆర్ఐ మరియు డీటీ అధికారులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూతాయి కే గ్రామపంచాయతీ సర్పంచ్ మాడవి సింధు, ఉప సర్పంచ్ జైతు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో భూసంబంధిత సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్కులు, ప్రభుత్వ పథకాల అమలులో రెవెన్యూ అధికారుల సహకారం ఎంతో కీలకమని అన్నారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్న అధికారులకు కృతజ్ఞతగా ఈ సన్మానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోయాం భీంరావ్, పోయాం రత్నమాల, తొడసం చంపంత్, తొడసం కళాబాయి, గోడం విమలాబాయి, తొడసం జగన్, తొడసం గణేష్‌తో పాటు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. సన్మానం అనంతరం అధికారులు గ్రామాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

## భూతాయి కే గ్రామ శివరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.



అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని భూతాయి కే గ్రామ సమీపంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను గ్రామ యువత క్రీడా అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించగా, ప్రారంభ కార్యక్రమానికి సర్పంచ్ అభ్యర్థి మాడవి జైతు, గ్రామ పటేల్, మహాజన్, దేవరి హాజరయ్యారు.టోర్నమెంట్ ప్రారంభ సందర్భంగా మాడవి జైతు టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు దృష్టి పెట్టడం ఎంతో అవసరమని, క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా గ్రామంలోని యువకులకు ప్రతిభను చాటుకునే అవకాశం లభిస్తుందని, భవిష్యత్తులో ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తాను పూర్తి సహకారం అందిస్తానని మాడవి జైతు హామీ ఇచ్చారు. గ్రామంలో క్రీడా మైదానాల అభివృద్ధి, యువతకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలి మ్యాచ్‌ను ఆసక్తిగా తిలకించగా, ప్రేక్షకుల కేరింతలతో మైదానం మార్మోగింది. టోర్నమెంట్‌లో చుట్టుపక్కల గ్రామాల జట్లు కూడా పాల్గొననున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వం వెంటనే మా పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి.

### -మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బొడ్డు నాగరాజ్ గౌడ్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచుల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం శనివారం ఉన్నందున ముందస్తు అరెస్టు చేశారు. గతంలో చేసిన పనులు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వము మాజీ సర్పంచులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. పుస్తెలు తాకట్టుపెట్టి గ్రామాభివృద్ధి చేసిన డబ్బులు ఇవ్వడానికి భయపడుతున్న ప్రభుత్వం వెంటనే మంచాల మండలంలో 23 గ్రామపంచాయతీలో దాదాపు 3 కోట్ల రూపాయలు ఇవ్వకుండా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. కానీ మా పాత బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే మా పెండింగ్ బిల్లులు మంజూరు చేయగలరని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బొడ్డు నాగరాజ్ గౌడ్, మాజీ సర్పంచులు అనిరెడ్డి జగన్ రెడ్డి, బాల్ రాజ్, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి చిత్రం వేసిన రామకోటి రామరాజు

### -శంకు, చక్రం, నామం, దేవాలయం అవాలతో అద్భుతం

### -భక్తులను ఆకట్టుకున్న అద్భుత చిత్రం



అక్షర విజేత గజ్వేల్ :

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శంకు చక్రం నామం దేవాలయం చిత్రాలను అవాలను ఉపయోగించి అద్భుతంగా తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. గత 30 సంవత్సరాలనుండి ఎన్ని రకాల భగవంతుని చిత్రాలను చిత్రించానన్నారు. ప్రతి పండుగకు ఏదో ఒక చిత్రం వేయడం ఆ భగవంతుడు నాకు కల్పించి అద్భుత కళ అని అన్నారు. ఉత్తర ద్వారం ద్వారా ముక్కోటి దేవతల దర్శనం భాగ్యం పొందడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు.

అక్షర విజేత

మంగళవారం 30 డిసెంబర్ 2025

# ముక్కోటి కి ముస్తాబైన సుందరగిరి వెంకటేశ్వర ఆలయం

**- ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్న స్వామి వారు-ఏర్పాట్లను పరిశీలించిన ఎస్.ఐ దూలం పృథ్విధర్ గౌడ్**

అక్షర విజేత:చిగురుమామిడి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన పురాతన వైష్ణవ క్షేత్రమైన చిగురుమామిడి మండలం లోని సుందరగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ముక్కోటి ఏకాదశి పర్వదినానికి అంగరంగ వైభవంగా ముస్తాబైంది మంగళవారం ఉదయం 4 గంటల నుంచి స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్నారు. వైకుంఠ ఏకాదశి గాను పిలుచుకునే ఈరోజున స్వామి వారిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయన్నది భక్తుల విశ్వాసం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా దర్శించుకునేందుకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగు నీటితో పాటు క్యూ లైన్లు, బారికేడ్లు సిద్దం చేయడం జరిగిందని ఆలయ నిర్వహణాధికారి కొండపర్తి రాజ్ కుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ చొల్లేటి శంకరయ్య లు తెలిపారు. స్వామి వారిని దర్శించుకునే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను నూతన ఎస్ఐ పృథ్విధర్ గౌడ్

**భక్తులకు కొంగు బంగారం**



మహిమాన్వితమైన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు తాము కోరిన కోర్కెలు తీరుతాయన్నది భక్తుల విశ్వాసం.. భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్న స్వామి వారిని సుదూర ప్రాంతాల నుంచి దర్శించుకున్న భక్తులు కోర్కెలు తీరడంతో మొక్కులు



తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

**కోరమీసాల స్వామి ఈ ఆలయ ప్రత్యేకత**

రాష్ట్రంలోనే కోరమీసాల వెంకటేశ్వర స్వామి గా సుందరగిరి గ్రామంలో 400 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రత్యేకతగా భక్తులు పేర్కొంటున్నారు

**ప్రముఖుల దర్శనం, కట్టిన ముడుపులు...**

మాజీ ప్రధాని మౌన ముని స్వర్గీయ పీవీ నరసింహా రావు నుంచి మొదలుకొని పెద్దపల్లి ఎంపీ వెంకటస్వామి, ప్రస్తుత ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,అప్పటి కరీంనగర్ ఎంపీ ప్రస్తుత హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నంప్రభాకర్, ఎమ్మెల్యే లు బొమ్మ వెంకన్న, ఒడితల సతీష్ కుమార్ లు స్వామి వారికి ముడుపులు కట్టిన వారిలో ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుకను అందుబాటులో ఉంచాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

అక్షర విజేత మాసాయిపేట




మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక గురించి ఆయా ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈరోజు కలెక్టరేట్ సమీక్షలు నిర్వహించారు. ఇందరమ్మ ఇల్లా నిర్మాణం కోసం జరుగుతున్న పనులు అవసరమైన ఇసుకతో పాటు ఇందిరా మహిళా భవన నిర్మాణానికి అవసరమైన ఇసుకను సాండ్ బజార్ నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. విడతల వారిగా ఇసుకను కొనుగోలు చేసి సమస్య లేకుండా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.

## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

అక్షరవిజేత మామడ: మండలం లోని దిమ్మదుర్తి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద సర్ధార్ సోమవారం రోజున సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత రావిల్లి శ్రీనివాస్ గౌడ్ వహించారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర గౌడసంఘ జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ మూడువందల సంవత్సరాల క్రితమే దళిత బహుజనులకు రాజ్యాధికారం కోసం సాయుధ పోరాటం చేసిన యోధుడు పాపన్న పన్నుల నిరకరణ, రాజ్యాహింసకు వ్యతిరేకంగా, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులు అన్నారు.

దేశంలో మొట్టమొదటి సారి మొగల్ పాలకుల మెడలు వంచి బహుజనులకు రాజ్యాధికారం సాదించిన విప్లవ వీరుడు పాపన్న అన్నారు.పాపన్న పోరాట స్ఫూర్తి తో గౌడ కులస్తులు గీత కార్మికులు బహుజనులు రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు. రాజ్యాధికారం ద్వారానే అన్ని రంగాలలో బహుజనులకు సమన్యాయం జరుగుతుంది అన్నారు.

గ్రామంలో గౌడ కులస్తులు గీత కార్మికుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనుపురం వెంకట రమణ గౌడ్, రాష్ట్ర నాయకులు పొన్నం సురేందర్ గౌడ్, పడాల రాజేందర్ గౌడ్, తీగెల వెంకట్ గౌడ్, కొండ బాల గౌడ్, గ్రామ సర్పంచ్ అల్లెపు లక్షణ్, పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నిర్మల్ ఇంచార్జ్ కొరిపల్లి రాంకిషన్ రెడ్డి, జిల్లా నాయకులు రామకృష్ణ గౌడ్, యాగండ్ల దశ గౌడ్, పిచర శ్రీనివాస్ గౌడ్, గోప నాయకులు మల్కాగౌడ్, నాగుల శ్రీనివాస్ గౌడ్, అయ్యన్న గౌడ్, గణేష్ గౌడ్, జిల్లా నాయకులు కోరుకొప్పుల గంగాగౌడ్, అల్లకొండ రత్న గౌడ్, రాజేశ్వర్ గౌడ్, నర్సాగౌడ్, కొండా గౌడ్, పాకాల చంద్ర శేఖర్ గౌడ్, హన్మగౌడ్, మేడి నారగౌడ్, గంగాధర్ గౌడ్, హనుమగౌడ్ రాజేశ్వర్ గౌడ్, లతో పాటు జిల్లా లోని గౌడ్ కులస్తులు గీత కార్మికులు పాల్గన్నారు అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి ఎస్ఐ గా దూలం పృథ్వీధర్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

అక్షర విజేత:చిగురుమామిడి



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల నూతన ఎస్ఐ గా దూలం పృథ్వీధర్ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ సీసీఆర్బి లో విధులు నిర్వహించిన వీరు బదిలీ పై చిగురుమామిడి కి వచ్చారు,ఇక్కడ పనిచేసిన ఆర్ సాయి కృష్ణ మానకొండూర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ పృథ్విధర్ గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

## పాములపర్తి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ ప్రారంభం

**-మండల విద్యాధికారి వెంకటరాములు**









అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైబ్రరీ ని మండల విద్యాధికారి వెంకటరాములు చేతుల మీదుగా గ్రామ నూతన పాలక వర్గం సమక్షంలో సోమవారం రోజు ప్రారంభించారు.లైబ్రరీలో పిల్లల స్థాయికి అనుగుణంగా ఆరు వందల పుస్తకాలు అందించడం జరిగింది.నాలుగు స్టడీ టేబులు నాలుగు దరి చాపలు నాలుగు బీరువాలు తరగతి వారి రిజిస్టరులు అందజేయడం జరిగింది.మండల విద్యాధికారి వెంకటరాములు మాట్లాడుతూ లైబ్రరీ ఆవశ్యకతను గురించి తెలియజేస్తూ లైబ్రరీలో పిల్ల స్థాయికి అనుగుణంగా కథల పుస్తకాలు అందుబాటులో ఉన్నవి వాటిని చదివిస్తూ ప్రతి పిల్లవాడికి రీడింగ్ స్కిల్స్ డెవలప్ చేయాలి అని పాఠశాల ఉపాధ్యాయురాలు హేమలత ముప్పై వేల రూపాయల పుస్తకాలు పాఠశాలకు వితరణ గావించి ఆదర్శముగా నిలిచారని వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొనుటకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,నరసింహులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం,పాములపర్తి పిజిహెచ్ఎం లతీఫ్ సైదా,రూమ్ టు రీడ్ కో ఆర్డినేటర్ పల్లె వెంకన్న,నూతన సర్పంచ్ భవాని బాలకిషన్, ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్,వార్డు సభ్యులు మల్లేశం,లక్ష్మణ్ గౌడ్,కర్ణాకర్,ప్రభాకర్,నరేష్, రాజు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగలు అరెస్ట్

**-1150 గ్రాముల గంజాయి, 12కేజీల కాపర్ వైర్, బైక్ లు పట్టివేత**

**-రూరల్ ఏ సీ పి విజయ్ కుమార్**

అక్షర విజేత,చొప్పదండి:




వివిధ దొంగతనాలలో ఇద్దరు దొంగలను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ రూరల్ ఏసీపి విజయ్ కుమార్ తెలిపారు.దొంగల నుండి 1150 గ్రాముల గంజాయి,12 కిలోల 58 గ్రాముల కాపర్ వైర్, హీరో స్ప్లెండర్ బైక్ స్వాదీన పరుచుకున్నట్లు చొప్పదండి పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన వివరాలు వెల్లడించారు.చొప్పదండి ఎస్సై ఎన్. నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్లాపూర్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా రామ్ టెంకి శివప్రసాద్ (28),చొప్పదండి,గోగులకొండ మహేష్ (23)భూపాలపట్నం మోటార్ సైకిల్ ను తనిఖీ చేయగా వారి వద్ద 1150 గ్రాముల గంజాయి దొరికినది.వారిని విచారించగా వీరిద్దరితో పాటు జూలపల్లికి చెందిన నీరుమట్ల అజయ్ తో కలసి గంజాయిని మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుండి తక్కువ ధరలకు తీసుకొని వచ్చి చొప్పదండి ప్రాంతంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని పలు ప్రాంతాలలో చొప్పదండి, కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్,రామడుగు,గంగాధర పోలీస్ స్టేషన్లో పరిధిలో ట్రాన్స్ఫార్మర్ దొంగతనం చేసి వాటి నుండి వచ్చే కాపర్ ను చొప్పదండిలో స్క్రాప్ రిసీవర్ యజమాని అనుమల్ల మల్లేశంకు అమ్మినట్లు,కరీంనగర్ టూ టౌన్ పరిధిలో శర్మ నగర్ లో బైక్ దొంగతనం చేసి ఆర్నకొండ మోదుంపల్లి శేఖర్ కు అమ్మినట్లు ఒప్పుకోగా వాటిని రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితుల్లో ఒకరైన రామ్ టైంకి శివపై గతంలో వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైక్ దొంగతనం,హౌస్ బ్రేకింగ్ కేసు చొప్పదండి పరిధిలో కాపర్ దొంగతనం కేసు ఉండగా గోగులకొండ మహేష్ పై కాపర్ దొంగతనం కేసు ఉందని తెలిపారు.పరారీలో ఉన్న మరో నిందితుడు జూలపల్లికి చెందిన నేరుమట్ల అజయ్ పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నట్లు తెలిపారు.ఈ కేసుల చేధనలో భాగంగా కృషి కేసిన చొప్పదండి సీ ఐ ఎ.ప్రదీప్ కుమార్,ఎస్సై నరేష్ రెడ్డి,ఏఎస్ఐ ఫసియుద్దీన్, కానిస్టేబుల్స్ అనిల్ కుమార్, సృజన్, భార్గవ్,అరవింద్ లను కరీంనగర్ రూరల్ ఏసిపి జి.విజయ కుమార్ అభినందించారు.అనంతరం పలువురికి రివార్డులు అందజేశారు

## కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్స్, వాటర్ బాటిల్స్ అందించిన కెవి రమేష్ రాజు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

కరాటే లో మెరుగైన ప్రదర్శన ప్రదర్శించిన విద్యార్థినీలకు మాజీ జైలు అడ్వైసరీ మెంబెర్ లయన్ కె.వి.రమేష్ రాజు జన్మదిన వేడుకల సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని గవర్నమెంట్ హై స్కూల్ లో కరాటే షాటో బూడో కరాటే అసోసియేషన్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు సుమారు 20 మందికి కరాటే బెల్ట్స్, సర్టిఫికేట్ లు, స్టీల్ వాటర్ బాటిల్స్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగన్ పల్లి రామోజీ ఫౌండేషన్ స్కూల్, ఆరుట్ల జిల్లా పరిషత్ హై స్కూల్, ఇబ్రహీంపట్నం గర్ల్స్ హై స్కూల్స్ కి చెందిన విద్యార్థినిలతో పాటు కరాటే గ్రాండ్ మాస్టర్ అశోక్ కుమార్, సురేష్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పోలీస్ విధి విధానాల పై విద్యార్థులకు అవగాహన

**కాకతీయ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోలా ఏలియాస్**

అక్షర విజేత దేవరకద్ర : - పోలీస్ విధివిధానాలపై కాకతీయ మోడల్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దేవరకద్ర మున్సిపాలిటీలోని కాకతీయ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ప్రాజెక్టు వర్క్ సందర్భంగా సోమవారం దేవరకద్ర పోలీస్ స్టేషన్ ను విద్యార్థులుకలిసి పోలీస్ స్టేషన్ చేరుకొని పోలీస్ స్టేషన్ లో పోలీస్ విధి, విధానాలను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు సిబ్బంది కలసి పోలీస్ విధి విధానాలతో పాటు సైబర్ క్రైమ్ గురించి, నాగేశ్వరరావు ఫైర్ గురించి, కానిస్టేబుల్ భాగ్యరేఖ పోలీస్ స్టేషన్ యొక్క విధులను గురించి వివరంగా అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ లు ఏమైనా జరిగినట్లయితే 1930కు, అత్యవసర కేసులు ఉన్నట్లయితే 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలుపాలని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమం పాఠశాల యాజమాన్యులు గౌని రాయిరెడ్డి అనుమతితో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోలాఎలియాస్ సార్, ఉపాధ్యాయ సిబ్బంది. పాల్గొన్నారు.



## అంగరంగ వైభవం అఖండ హరే రామ నామ జపం

**-పుష్య శుద్ధ దశమి ఆశ్రమ వ్యవస్థాపక వార్షికోత్సవం**

**-2026 పాండురంగ ఆశ్రమ క్యాలెండర్ ఆవిష్కరణ**

అక్షర విజేత గజ్వేల్:



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం భవనాందాపూర్ లోని పాండురంగ ఆశ్రమంలో జరుగుతున్న శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో సోమవారం ఎంతో విశేషమైన రోజు.పుష్య శుద్ధ దశమి ఆశ్రమ వ్యవస్థాపక వార్షికోత్సవం ఈ సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో మూడు ప్రాంతాల్లో మూడు క్రతువులు వైభవంగా సమాంతరంగా కొనసాగాయి.ఓవైపు పాండురంగ స్వామి మూలమూర్తులకు 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం లక్ష పుష్పార్చన కార్యక్రమాలు జరుగుతుండగా మరోవైపు నాదమంటపంలో నామ సేవకులతో ప్రత్యేక పూజా కార్యక్రమం కొనసాగింది.ఇంకోవైపు సాద మంటపంలో అఖండ హరే రామ నామ జపం మార్మోగింది.సోమవారం సిద్దిపేట మెదక్ సంగారెడ్డి వరంగల్ హైదరాబాద్ తదితర జిల్లాలకు చెందిన వర్గల్ బొర్రగూడెం సాదు వెల్లి చిన్నకోడూరు వెల్దండ మొదలగు గ్రామాల శాఖలవారు హాజరయ్యారు.భక్తులందరికీ సాదమండపంలో అరటాకుల్లో ఏర్పాటుచేసిన శుద్ధమైన భోజనం తిరుమల తరిగొండ వెంగమాంబ సత్రాన్ని తలపించింది.2026 పాండురంగ ఆశ్రమ క్యాలెండర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించి అందరికీ అందజేశారు.మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినంతోపాటు ఏడో రోజు నామ సప్తాహ కార్యక్రమం భగవత్ సేవా సమాజం వివిధ శాఖల సమ్మేళనం అద్భుతంగా జరగనుందని ఆశ్రమ నిర్వాహకులు తెలియజేశారు.

## చనిపోయిన తన స్నేహితుని కుటుంబానికి 76 వేల రూపాయలు ఆర్థిక సహాయం

అక్షర విజేత గోపాల్పేట ,రేవల్లి

వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలోని 1999-2000 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన వి. కిరణ్ కుమార్ 16/09/2025 రోజు అకాల మరణం చెందాడు. ఆ కుటుంబానికి క్లాస్మేట్స్ తరపున 76000 ఆర్థిక సహాయాన్ని అతని భార్య స్రవంతి అతని తండ్రి ఆంజనేయులుకు



# చట్టం చుట్టమౌతుందా??..డబ్బుంటే..
# అభాగ్యురాలికి దొరకని పోలీస్ ప్రొటెక్షన్..

**-మధ్యాహ్నం 1:30 గంటలకు  పోలీస్ స్టేషన్ కు స్పందించని రక్షణా వ్యవస్థా..**

**-4:30 గంటలకు తీసుకొన్నా ఫిర్యాదు.. తిరిగి ఇవ్వని ఫిర్యాదు రసీదు..**

**-నాగారం నాయకులు, కాలనీ మహిళలు,యువకులే, మహిళలకు ఆధారం..**

అక్షర విజేత మేడ్చల్, నాగారం

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో రవీంద్ర నాగర్ కాలనీ లో వీరన్న నాయక్ ఎన్ ఎఫ్ సీ లో వృతి. భార్య అమల బాయి  ప్లాట్ నెంబర్ 7లో గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. వీరికి ఒక కూతురు , ఒక కొడుకు. వీరన్న నాయక్ అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు అని భార్య అమల బాయి, కూతురు తెలిపింది. అమల బాయి రోదిస్తూ.గత నాలుగు సంవత్సరాలు గా అక్రమ సంబంధం , విడాకుల కేస్,మెయింటనెన్స్, ఇంటి పై హైకోర్టు లో కేసు నడుస్తుంది. ఇదే తరుణం లో ఎవరికి తెలియకుండా ప్లాట్ నెంబర్ 7 గోపి క్రిష్ణ కాలనీ ఇంటిని వీరన్న నాయక్ అమ్మకం జరిపాడు. ఈ ఇంటి నుంచి బార్య ను ఎలాగైనా పంపించాలన్న నెపం తో గతం లో కొంతమంది నీ తీసుకొని వచ్చి ఇబ్బందులకు గురిచేసారు అని అమల బాయి



రోదిస్తూ తన ఒక్క కూతురితో మీడియాకు మొర పెట్టుకొన్నారు. సోమవారం మధ్యాహ్నం అమల బాయి వృత్తి రీత్యా పని కి వెళ్ళిన తరుణం లో భర్త వీరన్న నాయక్  కొంత మంది అధిక సంఖ్యలో ఆడవాళ్లను తీసుకొచ్చి ఇంట్లో నుండి వంట, బట్టలు , సామాన్లు బయట పడేశారు. ఇలాంటి దారుణం అయినా ఘటన ఎక్కడ చూడలేదు అని కాలనీ చుట్టుపక్కల వాసులు తెలిపారు. ఒక 18,19, సంవత్సరాల అమ్మాయిని, హ్యాండీ క్యాప్డ్ అబ్బాయి నీ బయటికి గెంటేసే అధికారం ఎక్కడిది అని కాలనీ



వాసులు, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మల్లేష్ యాదవ్, సాయి నాథ్ గౌడ్, రవీందర్ రెడ్డి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పై నాగారం మొత్తం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన యెక్కడ చూడలేదు అని కాలనీ వాసులు మొత్తం అమల బాయి కి సపోర్ట్ గా నిలబడి పెద్ద ఎత్తున యువకులు,నాయకులు కాలనీ వాసులు వచ్చి ఇంటి నీ ఆక్రమించిన వారిని బయటికి పంపించి, సామాన్లు, నాయకుల, మహిళల యువకుల సహాయం తో ఇంటిలో పెట్టించారు.ఖ

# కారు ఢీకొని యువకునికి తీవ్రగాయాలు...



అక్షరావిజేత మామడ:మండలం లోని కొరిటికల్ గ్రామానికి చెందిన మేక రఘు సోమవారం  రోజున ద్విచక్రవాహనం పై నిర్మల్ వెళుతుండగా డిగ్రీ కళాశాల సమీపం లో వెనుకనుండి వచ్చిన కారు బలంగా ఢీ కొట్టడం తో తలకు గాయమై తీవ్రరక్త స్రావం జరగడంతో వెంటనే స్థానికులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగింది

# ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశంతో కౌకుంట్ల నూతన జిపి భవనం పనులకి శంకుస్థాపన





కోకుంట్ల మండల సర్పంచ్ నరేష్ కుమార్

అక్షర విజేత దేవరకద్ర : -  దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ భవనంకు శంకుస్థాపన చేశారు. దేవరకద్ర నియోజకవర్గం లోని కౌకుంట్ల మండల కేంద్రంలో గ్రామంలో ప్రజలకు మెరుగైన పాలన, సౌకర్యాల కల్పనే లక్ష్యంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశం మేరకు సోమవారం నూతన గ్రామపంచాయతీ భవనం పనులకు సర్పంచ్ నరేష్ కుమార్, ఉప సర్పంచ్ లక్ష్మీ కాంతారావు, శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. గ్రామ పరిపాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా ఉండేలా ఈ నూతన భవనం ఉపయోగపడనుందని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో
ఉప సర్పంచ్ లక్ష్మీకాంత్ రావ్, మాజీ సర్పంచ్ సప్నకిషన్ రావ్, ఎంపీడీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ రాజ్ ఏఈ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ..యాక్ట్ పై అవగాహన..

రేపల్లె 29 12 25.అగ్రకులల వారు ఎస్సీ, ఎస్టీ లను అంటరానితనాన్ని ప్రోత్సహించినా, పాటించినా అలాంటి వారికి జైలు శిక్షతోపాటు  జరిమానా ఉంటుందని సీనియర్ న్యాయవాది, రేపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్, గుజర్లమూడి ప్రశాంత్ కుమార్ అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన%శీ% నందు ఎస్సీ ఉద్యోగుల సేవా సంఘం రేపల్లె ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన సదస్సులు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఉద్యోగుల సేవ సంఘం అధ్యక్షుడు దర్శి భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఆర్టికల్ 16 (4) ఉద్యోగుల భర్తీలో ఎస్సీ ఎస్టీలకు కల్పించే రిజర్వేషన్లను వివక్షంగా విభజించకూడదని, నీకోసం జరిగే పోరాటంలో నీవు పాల్గొనకపోతే నీ బానిసత్వానికి నీవే కారణం అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో వివరించారని అది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు తెలివిగా ముందుకు సాగాలన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు కారంచేడు, నీరుకొండ తదితర ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీల పై జరిగిన సంఘటనలతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకుని వచ్చి దళితుల మనోభావాలను కించపరిచే అగ్రకులాల దుఃఖారానికి బలవుతున్న దళితుల మాన, ప్రాణాలను కాపాడటానికి డాక్టర్ కత్తి పద్మారావు చేసిన కృషి దళితులు మరువరున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అవినీతిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా చదవాలని అందులోని అంశాలను పరిగణలోకి తీసుకొని ఆయన చూపిన మార్గంలో పయనిస్తే దళితుల అభివృద్ధి తధ్యమన్నారు. ఎస్సీ ఎస్టీలు విద్య, ఉద్యోగాలతోనే అభివృద్ధి చెందగలరని ఆయన ఆశ భవ వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరూ కష్టపడి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన వివరించారు. సమాజంలో అట్టడుగునున్న దళిత వర్గాలను ఉన్నత శిఖరాలలో ఉన్న ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు ఆదరించి అలాంటివారిని




ప్రోత్సహిస్తే సమాజ అభివృద్ధి తోపాటు దళితుల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు, ఉపాధ్యాయులు అంబటి జాకోబ్, వై సి ఎస్. కృపారావు, అంబటి. ఫ్రాన్సిస్, గాలి సురేష్, ఆవుల సాంబశివరావు, విప్పర్ల రాజు, గద్దె రవీంద్ర, కొరివి రాంబాబు, తెనాలి చిన్న, బి.  వెంకటేశ్వరరావు, మేకతోటి మోక్షానందం, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు జిల్లావ్యాప్తంగా యూరియా సరఫరా పూర్తిస్థాయిలో కొనసాగుతోంది.

**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



రంగారెడ్డి జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లావ్యాప్తంగా యూరియా సరఫరా పూర్తిస్థాయిలో కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని యూరియా పంపిణీ కేంద్రాలకు అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రైతులకు సౌకర్యవంతంగా, క్రమబద్ధంగా యూరియా పంపిణీ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు, అలాగే రైతులకు స్పష్టంగా కనిపించే విధంగా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. విక్రయ కేంద్రాలకు యూరియా సరఫరా తగినంతగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అంతరాయం లేకుండా స్టాక్‌ను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా చేపడతామని తెలిపారు.

# ఏడు రోజుల పాటు రథస్థప్తమి ఉత్సవాలు

**: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**

శ్రీకాకుళం

ప్రసిద్ధ సూర్య దేవాలయం శ్రీకాకుళం జిల్లా అరసవల్లి ఆదిత్యుని ఆలయంలో ప్రధాన వార్షిక ఉత్సవం రథసప్తమిను అంగరంగవైభవంగా జరిపేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర  పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. ఈ మేరకు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి ఆయన క్యాంప్ కార్యాలయంలో రథసప్తమి ఏర్పాట్లపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర రెడ్డి, సంయుక్త కలెక్టర్ ఫార్మాన్ అహ్మద్ ఖాన్ లతో సమీక్షించారు. జనవరి 25వ తేదీన రథసప్తమి జరుగుతూ ఉండగా.. అందుకు వారం రోజుల ముందు నుండి ఈ ఉత్సవాలు జరిగే విధంగా ఏర్పాటు ఉండాలని సూచించారు. 19వ తేదీన ఉత్సవాలు మొదలు కావాలని, ఆఖరి మూడు రోజులైన 23, 24, 25 తేదీలు మరింత అట్టహాసంగా జరగాలని తెలిపారు.



ఈ ఉత్సవాలలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, క్రీడా, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను భాగస్వామ్యం చెయ్యాలని కోరారు. ఉత్సవాల ఆహ్వాన పత్రిక మొదలుకొని అన్నీ నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం జరగాలని, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రముఖులకు ఆహ్వానాలు పంపాలని కోరారు. ఉత్సవ నిర్వహణ పై పూర్తి నివేదిక సిద్ధం చేసిన తరువాత మరోసారి సమీక్షించి తుది నిర్ణయం తీసుకోనున్నట్టు స్పష్టం చేశారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు సత్వరం పరిష్కరించాలి..

**-రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి..**

రేపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు సత్వరం పరిష్కరించాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి ఆదేశించారు.

సోమవారం నాడు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి  సోమవారం నాడుకార్యాలయం రేపల్లె నందు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి  అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది సదరు ప్రజా గ్రీవెన్స్ కు  వచ్చిన ఫిర్యాదు వివరములు ఆర్డీవో మీడియాకు తెలిపారు..నగరం మండలం బోర మాది గ పల్లి గ్రామ నివాసి అయిన పమిడిపాముల వీరయ్య అనువారు తన భూమిని 22(%ఖ%) నుంచి తొలగించవలసినదిగా కోరుతూ చెరుకుపల్లి మండలం తూర్పు పాలెం గ్రామ నివాసి అయిన వి రాంబాబు అనువారు  నగరం మండలం బోర మాదిగ పల్లి గ్రామం నందు తనకి భూమి కలదని సదరు భూమిని 22(%ఖ%) లిస్టు నుంచి తొలగించవలసినదిగా కోరుతూ..... కొల్లూరు మండలం పోతార్లంక గ్రామ నివాసి అయిన రావి నాంచారమ్మ అను వారు పోతర్లంక గ్రామమునందు తనకు భూమి కలదని సదరు భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ . రేపల్లె మండలం పేటేరు గ్రామ నివాసి  మసీద్ ఏ సహాబా మసీదు యొక్క ప్రెసిడెంట్ అయిన షేక్ పారే గౌస్ అబ్దుల్ అనువారు పేటేరు గ్రామం నందు గల ముస్లిం స్మశానమును సర్వే చేయవలసిందిగా కోరుతూ  మొత్తం నాలుగు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్**

రేపల్లె..  29 12 25 రేపల్లె పురపాలక సంఘంలోని కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. సోమవారం రేపల్లె పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ సాంబశివరావు ను నుయూనియన్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో  ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ సమస్యలతో పాటు వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని లేనిచో ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం క్యాబినెట్ లో తీసుకున్న కార్మికుల పనిగంటలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. ఇప్పటికే కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని దానిని 10 గంటలకు పెంచడం వలన వారు శారీరకంగా మానసికంగా పలు సమస్యలు ఆరోగ్యపరంగా ఎదుర్కోన వలసి వస్తుందని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటలను ఉపసరించుకోవాలని లేనిచో

ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్నీర్ సింగరకొండ సిపిఐ నాయకులు సింగం వాణిశ్రీ కోన శ్రీనివాసరావు భిక్షాలు టి శ్రీనివాసరావు.. జాలయ్య. నంబూరు సత్యం తదితరులు పాల్గొన్నారు..



# ఆదోనిని జిల్లాగా చేస్తామని మాట తప్పిన కూటమి ప్రభుత్వం

**-లోక్ సత్తా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ ఆచారి....**

పత్తికొండ

పత్తికొండ:పత్తికొండ పట్టణంలో నాలుగు స్తంభాలు కూడలిలో లోక్సత్తా ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగినది ఈ ధర్నాను ఉద్దేశించి లోక్ సత్తా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనందచారి లోక్సత్తా తాలూకా అధ్యక్షులు పి జయ రాముడు మాట్లాడుతూ.

పశ్చిమ ప్రాంతమైన ఆదోని నీ జిల్లాగా తొలుత కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చెప్పి మాట మార్చడం తగదన్నారు. జిల్లా కేంద్రంగా కర్నూలు కు వెళ్లాలంటే ఆదోని, ఆలూరు, హులగుంద, హోలహరివి, పత్తికొండ, ఆస్పరి. ఎమ్మిగనూరు మంత్రాలయం చిప్పగిరి కోసిగి మండలాలు తదితర ప్రాంతాలు ఇబ్బందులకు గురి ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఆదోని ని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామని ప్రభుత్వం ప్రస్తుతం మాట మార్చడం జరిగిందన్నారు. కావున పక్షిమప్రాంత కరువు నేల అయిన ఆదోని ప్రాంత ప్రజలంతా ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు పోరుబాట పట్టాలన్నారు. ఆదోని చుట్టుపక్కల ఐదు మంది ఎమ్మెల్యేలు ఉన్నారని ఇందులో కేవలం కొందరు మాత్రమే మద్దతు పలికి మిగిలిన వారు మద్దతు పలకడం లేదన్నారు. కావున ఐదుగురు ఎమ్మెల్యేలు సమిష్టిగా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆదోనిని జిల్లాగా ప్రకటించేందుకు తమ వంతు కృషి చేసి భవిష్యత్ తరాలకు భరోసాగా నిలవాలన్నారు. కావున ఆదోని ని జిల్లా కేంద్రంలో




ఏర్పాటు చేసే వరకు చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు వివిధ వర్గాలకు చెందిన వారు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లోక్సత్తా నాయకులు ప్రసాదు. శ్రీనివాసులు. షరీఫ్. పటేల్ భాష. టైలర్ నబి. సుధాకర్. హరి. రంగన్న. దస్తగిరి. దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ కంటే ఎరువులను ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**-పత్తికొండ మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకటరాముడు....**

పత్తికొండ:పత్తికొండ సహాయ సంచాలకులు పత్తికొండ డివిజన్ పరిధిలోని మండలాలలో ఎరువులను అమ్మే డీలర్లు అందరికీ తెలియజేయునది ఏమనగా ఎరువులను అధిక ధరలకు ఎంఆర్పి కంటే ఎక్కువ అమ్మిన ఎరువులను పక్కదారి మళ్లించిన ఎరువుల కొనుగోలుదారులకు రషీద్ లేకుండా అమ్మిన ఎరువులతో పాటు ఇతరత్రా వాటిని అంటగట్టిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకోబడును మరియు యూరియా ను ఎమ్మార్పీ కంటే అమ్మిన యూరియాతోపాటు వేరే ఎరువులను లింకు ద్వారా అమ్మకాలు జరిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును యూరియా పై ప్రతి ఒక్క డీలర్లు రోజువారి అమ్మకాలు మరియు స్టాక్ నిల్వలు తోపాటు ఆన్లైన్లో అమ్మకాలని తప్పనిసరిగా నమోదు చేయవలసిందిగా హెచ్చరించడమైనది



ఈరోజు పత్తికొండ మండలంలోని యూరియా నిల్వలు ఉన్నటువంటి డీలర్ల షాపులను తనిఖీ చేసి స్టాక్ నిలవాలని రికార్డులను ఆన్లైన్ అమ్మకాలను తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకటరాముడు. సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి నేత జేబీ నివాసానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్

తిరుపతి, డిసెంబర్ 29:

తిరుమల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు సోమవారం తిరుపతిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేపీ శ్రీనివాస్ నివాసానికి ఆయన ఆహ్వానం మేరకు విచ్చేశారు. జేబీ శ్రీనివాస్ ఇంటిలో డిప్యూటీ స్పీకర్ కు తేనేటి విందును ఏర్పాటు చేశారు. తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలపై జేబి శ్రీనివాస్ తో సుదీర్ఘంగా రఘురామకృష్ణ రాజు చర్చించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని జేబీ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కు స్వాగతం పలికిన వారిలో శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, రాఘవ రఘురాం ఎస్వీఎం శ్రీధర్ కాలేషా, ఎయిర్ టెల్ విజయ్, జేబీ యువసేన నాయకులు ఉన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల, డిసెంబర్ 29:-

జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోతే, ఆ నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ప్రతి శాఖ తమకు కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా జల జీవన్ మిషన్, ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన, కృషి వికాస్ యోజన, పోషణ్ అభియాన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, మిషన్ వాత్సల్య, త్రిషోన్నతి యోజన, పీఎంఏవై (అర్బన్), ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని తెలిపారు. ప్రతి పథకానికి సంబంధించి మంజూరైన మొత్తం నిధులు, ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం, పథకం అమలవుతున్న ప్రాంతాలు, మిగిలి ఉన్న నిధులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, పనులు పూర్తయ్యే గడువు వంటి వివరాలతో మంగళవారం ఉదయంలోగా క్లుప్తంగా నివేదికలను తమకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు



# నూతన సంవత్సరం జనవరి 1 నుండి కొత్త జిల్లాలు అమలులోకి..

**-రాష్ట్ర రెవిన్యూ మంత్రి సత్య ప్రసాద్**



బాపట్ల జిల్లా ఇంచార్జ్ ఆర్ శ్రీనివాసరావు రేపల్లె

29 12 25. కొత్త జిల్లాలు మార్కాపురం మదనపల్లి( అన్నమయ్య) రంపచోడవరం జనవరి 1 కొత్త సంవత్సరం నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్లు స్టాంపులు శాఖ మాత్యులు ఏ సత్యప్రసాద్ తెలిపారు ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పెనుగొండ ను వాసవి పెనుగొండ గా మార్చేందుకు క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు రాజంపేటను కడపలో... రైల్వే కోడూరును తిరుపతిలో... మండపేటను రాజమండ్రిలో.. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపనున్నట్లు మంత్రి తెలిపారు.. గిద్దలూరు కనిగిరి ఎర్రగొండపాలెం తో కలిపి మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సత్య ప్రసాద్ తెలిపారు..

# సిఐటియు అఖిలభారత మహాసభల జీపు జాత

**చలో విశాఖ సిఐటియు**

**18 వ.మహాసభలు జయప్రదం చేయండి.**

**సిఐటియు రాష్ట్ర నాయకులు దివాకర్....**



పత్తికొండ

పత్తికొండ:సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జీపు జాత కార్యక్రమం సోమవారం పత్తికొండకు చేరుకొంది. ఈ సందర్భంగా జీపు జాతకు పత్తికొండ సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర ఆధ్వర్యంలో మండల కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ దగ్గర 18.వ సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని జీపు జాత కార్యక్రమంలో వచ్చిన నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు దివాకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రభాకర్, మాట్లాడుతూ కార్మికుల కర్షకులు పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పట్ల ఆల్ ఇండియా మహాసభల్లో చర్చించడం జరుగుతుందని ఈ మహాసభలకు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పత్తికొండ మండల అధ్యక్షులు గోపాల్ మద్దికేర మండలం కార్యదర్శి బురుజుల రాముడు, పత్తికొండ సిఐటియు ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు శేఖర్ సివిల్ సప్లై యామాలి యూనియన్ కార్మికులు పెద్ద హుస్సేన్ పరమేష్ ఆటో కార్మికులు హుస్సేన్ ఎన్టీఆర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండ సిపిఐ పార్టీ.

**-తన్నీరు సింగరకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి**

రేపల్లె

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ..వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా బాపట్ల జిల్లా రేపల్లె పట్నంలో జరిగిన మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ పట్నంలో జరిగిన మీడియా సమావేశంలోభారతదేశ స్వతంత్ర సంగ్రామంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించి తెల్లదొరలను ఈ దేశం నుండి తరిమికొట్టడంలో భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తీర్మానం చేసిన విప్లవ కారా. రాజకీయ పార్టీ సిపిఐ అని కొనియాడారు అనంతరం తెల్ల ధరలు పోయారు నల్ల ధరలు అధికారంలోకి వచ్చారు కూలీ నాలి చేసుకునే పేద కష్టజీవుల కోసం దున్నేవాడికే భూమి కావాలని బ్యాంకుల జాతీయకరణ కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం 18 సంవత్సరాల ఓటు హక్కు కోసం మహిళా బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడంలోనూ అనేక ఉద్యమాలలో పోరాటాలలో సిపిఐ అలుపెరగని పోరాటాలు చేసిందని ఇప్పటికీ చేస్తుందని భవిష్యత్తులో దోపిడీ ఉన్నంతకాలం అవినీతి ఉన్నంతకాలం అన్యాయం ఉన్నంతకాలం నీతి నిజాయితీలతో సమాజం సమ సమాజం స్థాపించేంతవరకు సిపిఐ జెండా ఎగురుతూ ఉంటుందని బడుగు బలహీన వర్గాల పక్షాన అనునిత్యం పోరాటం చేస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటాలను రూపు కల్పన చేసుకుని కార్మిక కర్షక రాజ్యం వచ్చేంతవరకు ఉద్యమాలను చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నంబూరు సత్యం, జాలయ్య తదితరులు పాల్గొన్నారు..



# శ్రీకాకుళం జిల్లాలో ఉన్న పంచాయతీలు పెరగనున్నాయా?

శ్రీకాకుళం

శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 30 మండలాల్లో ప్రస్తుతం 912 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఐతే ఈ నేపథ్యంలో జనాభా ప్రాతిపదికన, పాలనా సౌలభ్యం కోసం ప్రజలనుంచి వినతలు వచ్చాయి. ఈ మేరకు 52 కొత్త పంచాయితీల ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుమతుల తర్వాత పంచాయతీ విభజన సాధ్యమవుతుందని జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య తెలిపారు.ం



# రైతులంతా సమగ్ర భూ-సర్వేను సద్వినియోగం చేసుకోవాలి. తాసిల్దార్ శ్రీనివాసరావు

రేపల్లె

భట్టిప్రోలు మండలం అద్దేపల్లి రెవిన్యూ గ్రామం నందు సోమవారం రి-సర్వే పై గ్రామ సభను బట్టిప్రోలు తహసిల్దార్ మేక శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దారు మాట్లాడుతూ రీ..సర్వే నిర్వహణ రైతులకు గొప్ప వరమన్నారు. సుమారు 1923-1924 సంవత్సరంలో బ్రిటిష్ వారు నిర్వహించిన సర్వే ఫీల్డ్ మ్యాపులు ఆధారంగా ప్రస్తుత రెవెన్యూ రికార్డు ఉందని,అయితే ఆ రికార్డుల నందు రైతుల యొక్క భూకమతాలు ఒకరి సర్వే నెంబరు మరోకరికి మార్పు కాబడి రైతులు అనేక ఇక్కట్లు పాలు అవుతున్నారన్నారు.కొంతమంది రైతులు యొక్క భూములు పొరపాటుగా 22ఏ లిస్టులో నమోదు కాబడ్డాయని,అవన్నీ ఈ సమగ్ర-రీసర్వేలో ప్రక్షాళన జరుగుతుందని అన్నారు. కార్యక్రమములో రి సర్వే యొక్క విధి విధానాలను, సమస్యలు వచ్చిన వెనువెంటనే ఆపిల్ చేసుకునే అధికారము రైతుకు కల్పించడం జరిగిందని,అప్పిలేట్ అధికారి నేతృత్వంలో తక్షణమే ఆ గ్రామ పరిధిలోనే సమస్య పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భట్టిప్రోలు సర్పంచి ధారా రవి కిరణమై, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,మాచర్ల నాగరాజు,దీపాల శివ శివ ప్రసాదు,వి ఆర్ ఓ ఎన్.లక్ష్మి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా సి.బెళగల్ పోలీస్ వారి హెచ్చరికలు

కోడుమూరు

సి.బెళగల్ మండల ప్రజలకు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని SI U. వేణుగోపాల్ రాజు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. డిసెంబర్ 31వ అర్ధరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు టపాసులు, నిషేధించబడినవి యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం రహదారులను బ్లాక్ చేసి వేడుకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసి వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ అయ్యేవిధంగా కఠిన చర్యల తప్పవు.ముఖ్యంగా యువత యొక్క తల్లిదండ్రులు రాత్రి వేళల్లో వారి యొక్క పిల్లలు ఎక్కడున్నారనే విషయాన్ని గ్రహించి వారిని బయట తిరగకుండా చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించడం అయినది.



# తాసిల్దార్ కార్యాలయం నందు ప్రత్యేక రెవెన్యూ సదస్సు

కోడుమూరు

కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి గారి ఆదేశాల మేరకు సి.బెళగల్ మండల తాసిల్దారి కార్యక్రమం నందు ప్రత్యేక రెవెన్యూ సదస్సు లో భాగంగా సోమవారం నిర్వహించిన చుక్కల భూములు ప్రభుత్వ భూములు నిషేధిక భూములు పరిష్కారం కొరకు కొండాపురం నుంచి 76 అలాగే పోల్కల్ నుంచి 44 దరఖాస్తుల స్వీకరించామని తాసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు



విజేత



# శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం , క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసు లిమిటెడ్ యాజమాన్యం రిమ్స్ కాంట్రాక్టర్స్ లేబర్ లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి

**చట్ట బద్ధమైన హక్కులను, సౌకర్యాలను కాలరాస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలి**

**ఏ ఐ కే యం యస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ డిమాండ్**

శ్రీకాకుళం

రిమ్స్ ఆసుపత్రిలో గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా సెక్యూరిటీ గార్డ్స్ పట్ల నిరంకుశంగా వ్యహరిస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం యొక్క లేబర్ లైసెన్సు తక్షణమే రద్దు చేయాలని జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులును అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాశ్ డిమాండ్ చేశారు, ఈ రోజు ఉదయం 9 గంటలకు రిమ్స్ గేటు వద్ద రిమ్స్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ %×ఖీఖ% ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరా హారదీక్షలును ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో వివిధ రకాల కాంట్రాక్టర్లు రాజ్యాంగయేతర శక్తి లాగా వ్యహరిస్తున్నారని జిల్లా అధికారులన్న,, ప్రజాప్రతినిధుల అన్నా ఏమాత్రం గౌరవం లేదని కనీస వేతనాలు అమలు చేయవలసిన బాధ్యత జిల్లా అధికారులదేనని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో %×ఖీఖ% జిల్లా కమిటీ సభ్యురాలు సవలాపురపు కృష్ణవేణీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జీవో 138 ప్రకారం 18600 కనీస వేతనం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ జీవో అమలలో కాంట్రాక్టర్స్ నియంతల వ్యవహరిస్తున్నారని, కార్మికుల మధ్య చిచ్చు పెట్టీ వాళ్ళ మధ్య గొడవలు సృష్టించి వైట్ బ్లాంక్ పేపర్లు మీద సంతకాలు వేలిముద్రలు తీసుకొని అవి చేయని వారికి 30 వేతనాలు చెల్లించకుండా క్రూరంగా ఉన్నారు, సెక్యూరిటీ గార్డ్స్ కి గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించాలని వివిధ రకాలగా ఆందోళన పోరాటాలు చేస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్



యాజమాన్యం లో కనీస స్పందన లేదని తక్షణమే శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వారు సెక్యూరిటీ గార్డ్స్ తో చర్చలకు రావాలని సమస్య పరిష్కారం కోసం చొరవ చూపాలని లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

కార్మికుల పోరాటానికి ఇఫ్టూ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి. ప్రసాద్ సంఘీభావం

కార్మికుల రిలే దీక్షా శిబిరాన్ని ఐఎఫ్టియు ఏపీ రాష్ట్ర పూర్వాధ్యక్షులు పి. ప్రసాద్ ఈరోజు సందర్శించి తన సంఘీభావాన్ని ప్రకటించారు. కార్మికులు పోరాట దీక్షతో తమ కోర్కెల సాధన కోసం పోరాట మార్గాన్ని దీక్షను చేపట్టినందుకు అభినందిస్తూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిరవధికంగా సాగించాలని దశల వారీ పోరాటానికి సిద్ధపడాలని ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. యాజమాన్యం తక్షణమే కార్మికుల డిమాండ్లను పరిష్కరించే వైపుగా ముందుకు రావాలని, ఈ విషయంలో అధికారి యంత్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

దీక్ష లో కూర్చున్నావారు జోగి వెంకటరమణ ,గురుగుబెల్లి లక్ష్మణరావు మామిడి సూర్యనారాయణ, మిర్తిపాటి హైమారావు, సంధ్య కాపురెడ్డి రాజేశ్వరి, శాంతి కుమారి, దుర్గాప్రసాద్, వాహనరావు, నరసింగరావు, కొప్పుల రాజశేఖర్, హేమలత యస్ సుమతిలి , యూనియన్ అధ్యక్షులు గొల్లపల్లి రాజులు ప్రధాన కార్యదర్శి బగాది శ్రీనివాసరావు మద్ది శ్రీను సిరిపల్లి ప్రసాద్ తనుకు సంతోషి,బండారి,శేశికళ,గోవిందమ్మ, సాదు శ్రీనివాస్ దామోదర రవి కుమార్ తాళ్ళవలస రామారావు సతివాడ రాజేంద్రప్రసాద్ బన్నా అప్పన్న, అన్నేపు సూర్యనారాయణ, తిరుమలరావు, చిన్నారావు జయప్రద, భాస్కరరావు బీబీ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## 33 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ గారి క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 33,51,863 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 43 మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 33 లక్షల 51 వేల 863 రూపాయలను చెక్కుల రూపంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి కొద్ది కాలంలోనే 3 కోట్ల రూపాయలను 426 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు .. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియర్ ఖలీల్ , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా , కామిని మల్లికార్జున మరియు వార్డు ఇన్చార్జిలో , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం

**-కేబినెట్ ఆమోదంపై హర్షం తెలిపిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు -కందుకూరుపై మాట నిలబెట్టుకున్న కూటమి పెద్దలకు ధన్యవాదాలు**
**-జనవరి 4న కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం-నూతన సంవత్సర వేడుకలను క్రమశిక్షణతో జరుపుకోండి**

**-ఇక నిరంతరం యజ్ఞంలా కందుకూరు అభివృద్ధి - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, :కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపటంపై కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా, కందుకూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పునర్విభజన కమిటీ సభ్యులకు కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజల అభిప్రాయాలు, ఆశలకు అనుగుణంగా తాము చేసిన పోరాటం ఫలించిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కందుకూరు చరిత్రలో ఇది మరిచిపోలేని అధ్యాయమని తెలిపారు. డిసెంబర్ 31న కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలో కలుపుతూ గెజిట్ విడుదలవుతుందని ఎమ్మెల్యే వివరించారు. కందుకూరు నియోజవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని, అదే సమయంలో తోటివారికి ఇబ్బంది కలగకుండా, శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో రోడ్ల వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. గుడ్లూరు రోడ్డు, సింగరాయకొండ రోడ్డులో త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. తర్వాత కోవూరు రోడ్డు, కనిగిరి రోడ్డులో ఈ పనులు మొదలవుతాయన్నారు. కందుకూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం మరో 5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, త్వరలో నిధులు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. తన చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 4వ తేదీన కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. గుంటూరు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, గుంటూరు వారి ఆధ్వర్యంలో



పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందిస్తామని చెప్పారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

## డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో జరుగుతున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్, ఇతర అభివృద్ధి పనులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి పామూరు రోడ్డు జంక్షన్ వద్ద పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పామూరురోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేస్తున్న సర్కిల్ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అక్కడి నుంచి పామూరు బస్టాండ్ వైపు నిర్మించిన డివైడర్, కరెంటు స్తంభాలు, డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలను దగ్గరగా గమనించారు. పనులు త్వర త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పామూరు రోడ్డు జంక్షన్ వరకు పనులు పూర్తికాగా, డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చెయ్యాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి దివి కొండయ్య చౌదరి విగ్రహం వరకు పనులను సంక్రాంతిలోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ గణపతి, ఏఈ



బాలాజీ, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, బెజవాడ ప్రసాద్, కాంట్రాక్టర్ గొంది నర్సింగరావు, షేక్ మున్న, తల్లపనేని రవీంద్ర, మంచిరాజు మురళి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గ్రీట్ విత్ గ్రీన్' పోస్టర్లను ఆవిష్కరించినరెడ్ క్రాస్ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల, డిసెంబర్ 29:-

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రూపొందించిన 'గ్రీట్ విత్ గ్రీన్' పోస్టర్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను బొకేలు, కేకులు వంటి సంప్రదాయ పద్ధతులకు బదులుగా మొక్కలు నాటి, విద్యాసామగ్రి అందజేసే విధంగా జరుపుకోవాలని జిల్లాలోని అధికారులకు పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందిస్తాయని ఆమె తెలిపారు. జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ అధికారుల నుండి సేకరించిన మొక్కలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాటడం, అలాగే సేకరించిన విద్యాసామగ్రిని వసతి గృహాలలోని విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) అబ్దుల్ సమీతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీకి గుడ్ బై టిడిపిలోకి జాయిన్ అయిన ఎంపీపీ రామన మహాలక్ష్మమ్మ..

**- సాదర స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఉగ్ర..**

వెలిగండ్ల, వెలిగండ్ల ఎంపీపీ రామన.మహాలక్ష్మమ్మ, వైస్ఎంపీపీ ఎర్రబోయిన.భారతి, మాజీ జెడ్పీటిసి రామన. తిరుపతిరెడ్డి, కొటాలపల్లి సర్పంచ్ రామన. భాస్కర్ రెడ్డి వైసీపీ నాయకులు నాగూర్ యాదవ్ తో సహా 160 కుటుంబాలు ఆదివారం వైసీపీని వీడి టిడిపిలో చేరారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్ ( టిడిపి) కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు జిల్లా టిడిపి పార్లమెంటరీ పార్టీఅధ్యక్షులు డాక్టర్ ముక్కు. ఉగ్రనరసింహారెడ్డి వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత గుర్తింపు ఇవ్వటం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపు నకు అందరూ సహకరించి పార్టీ విజయానికికృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బీరం. వెంకటేశ్వర రెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కేలం.ఇంద్ర భూపాల్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా. వెంకటసుబ్బారెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా. ప్రతాప్ కుమార్, మాజీ టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి. వెంకటరెడ్డి, బీసీ నాయకులు మౌలాలి, సింగిల్ విండో డైరెక్టర్ సాల్మన్ రాజు, మండల క్లస్టర్ ఇంచార్జ్ మీనిగ. కాశయ్య, టిడిపి నాయకులు మోటాటి. సుబ్బారెడ్డి, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో 2026 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ




కంభం డిసెంబర్ 29 షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో 2026 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ను సోమవారం విజయవాడలోనీ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ అన్ పార్టీ ఆఫీసులో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐఏఎస్ రిటైర్డ్ ఎక్స్ ఎస్ సి కమిషన్ సెక్రెటరీ ఆర్ సుబ్బారావు, మరియు రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు దేవి ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని దళితులకు ఈ డైరీ క్యాలెండర్ ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ డైరీలో క్యాలెండర్లో అంబేద్కర్ కు సంబంధించిన అలాగే ఎస్సీ ఎస్టీకి సంబంధించిన సమాచారము ఎంతో ఉంది అని ఎస్సీ ఎస్టీలు ఈ డైరీని క్యాలెండర్ను చదువు కోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్స్ మరియు కమిటీ మెంబర్స్ కర్రీ రమేష్ బాబు, అల్లూరయ్య, అవిజా సంజీవరావు, కాటమల అజిత్ కుమార్, అడ్వకేట్ కాటమల హవిలా రాణి, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



.కడియం ప్రతినిధి,వై,నరేష్ మండల కేంద్రమైన కడియం రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు ఆదేశానుసారం ఎస్సై ధనలక్ష్మి ప్రసన్న, ఏఎస్ఐ నాగేశ్వరరావు, కానిస్టేబుల్స్ మల్లికార్జున, వెంకట్ లు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మండలంలోని జేగురుపాడు గ్రామ శివారు పాముల మెట్ట, జగనన్న కాలనీకి చెందిన జగతా గంగాధరం కుమారుడు జగతా శివ (19) ప్రమాదంలో మరణించినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధనలక్ష్మి ప్రసన్న తెలిపారు.

## టీడీపీ కుటుంబాలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శ






ఉలవపాడు, :ఉలవపాడులో ఇటీవల కన్నుమూసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దార్ల మల్లికార్జున ఇటీవల గుండెపోటుతో కన్నుమూశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మల్లికార్జున ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. మల్లికార్జున కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మల్లికార్జున అకాల మరణం పార్టీకి తీరని లోటు అని, పార్టీకి ఆయన ఎంతో సేవ చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కొనియాడారు.మరో నాయకుడు చింతల సింగయ్య మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మరణించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారి ఇంటికి వెళ్లి సింగయ్యను పరామర్శించారు. ఉలవపాడుకు చెందిన టిడిపి కార్యకర్త బొందు వెంకటరమణ ఇటీవల చనిపోగా ఆయన భార్య పద్మ, ఇతర కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, దాసరి వెంకటరావు సన్నిబోయిన ప్రభావతమ్మ, దార్ల యలమందమ్మ, ఎస్కే బాబు ఖాదర్ భాష, పసుపులేటి రాము ఇతర నాయకులు పాల్గొన్నారు

## పేదవారికి దుప్పట్లు పంపిణీ చేసిన ఐ.ఎఫ్.సి ఫౌండేషన్




కందుకూరు, :కుల,మతాలకతీతంగా గత ఐదు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్న పట్టణ శివారు ప్రాంతాల్లో కొంత మంది వృద్ధులు, పిల్లలు కప్పుకోవడానికి దుప్పటి లేక ఇబ్బంది పడుతున్న వారి పరిస్థితి చూసి చలించి పేదవారికోసం ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చేసి తద్వారా బ్లాంకెట్లు దాతల సహకారంతో పంపిణీ చేయడం జరిగింది అని సెక్రటరీ షంషేర్ అన్నారు.అలాగే ప్రతి ఇంటి నుండి సేకరించిన పాత బట్టలు కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, ట్రజరర్ హఫీజ్, అయూబ్ ఖాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు




## సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్‌లో క్రిస్మస్ సందడి.

కడియం ప్రతినిధి,వై.నరేష్ కడియం మండలం కడియపులంక గ్రామంలో సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్ లో క్రిస్టమస్ వేడుకలను సంఘ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది సాయంత్రం 6 గంటల నుండి క్రిస్టమస్ ఆనంద వేడుక సంఘ కాపరి రెవరెండ్ జీ వరప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ సభ్యులు మార్గాన్ని సత్యనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషం కరంగా ఉందన్నారు. మానవాళి రక్షణకొరకు క్రీస్తు భువి పై జన్మించిన శుభదినమే క్రిస్మస్ అని అన్నారు. వాక్య సందేశాన్ని పాస్టర్ ఆర్ డేవిడ్ రాజ్, అందించారు ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. అనంతరం సంఘంలో బాలబాలికల ప్రత్యేక గీతాలతో క్రీస్తును కీర్తించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులు పల్ల సుబ్రహ్మణ్యం, మార్గాన్ని ఏడుకొండలు, పులిదండి సుందర్రాజు మరియు సి ఆర్ వీరవల్లి నవీన్ కుమార్ డెలికేట్ కప్పుల విజయ్ కుమార్, సంఘ ట్రెజరర్ సబ్బుతి అబ్బులు మాస్టర్ సంఘ పెద్దలు, స్త్రీల సమాజం, సండే స్కూల్ సమాజం, యూత్ సభ్యులు, మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## మాగుంట సుబ్బరామరెడ్డి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం



కావలి, ;యం యస్ ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి జ్ఞాపకార్థం"రక్తదాన శిబిరం" ఏర్పాటు చేసారు.విద్యార్థులు,అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి.ఉమమాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో స్వర్గీయ సుబ్బారామిరెడ్డి జ్ఞాపకార్థంవారివర్ధంతి రోజున రక్తదాన శిబిరం కావలి రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, ఈ సంవత్సరంవర్ధంతి రోజునతుఫాన్ కారణంగా వాయిదా పడటంతో ఈ రోజు నిర్వహిస్తున్నామని అన్నారు.జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని కావలి రెడ్ క్రాస్ ట్రెజరర్ ఆరికట్ల మధుసూధన రావు, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి ప్రారంభించారు. రెడ్ క్రాస్ సిబ్బంది,రెడ్ క్రాస్ లైఫ్ నెంబర్ గడ్డం శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ టి ఉమ,వైస్ ప్రిన్సిపల్ కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రక్తదానంచేసిన వారికి హెచ్ డి యఫ్ సి బ్యాంక్ వారు బహుమతులు అందించారు.

## మాలకొండకు హుండీల ద్వారా ఆదాయం రూ.61,38,701

వలేటివారిపాలెం మండలంలోని మాలకొండలో ప్రసిద్ధి చెందిన శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలోని హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా నగదు రూ. 61,38,701లు ఆదాయంగా వచ్చినట్లు ఆలయ ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. వర్యవేక్షణాధికారిగా గుంటూరు దేవాదాయశాఖ సహాయ కమీషనర్, జ్యూయలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ సైదమ్మ బాయి సమక్షంలో హుండీలను




తెలిసి కానుకలు లెక్కించారు. కానుకల ద్వారా రూ. 58.87,491, అన్నదాన హుండీల ద్వారా రూ.2,51,270లు, భక్తులు నగదు కానుకగా సమర్పించారని చెప్పారు. బంగారం 83 గ్రాములు, వెండి 601 గ్రాములు, విదేశీ కరెన్సీ 143 డాలర్లు ఆదాయంగా సమకూరిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం సిబ్బంది, బ్రాహ్మణులు పాల్గొన్నారు.




## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు, :కందుకూరు పట్టణం 3 వార్డు, నల్లమల్లివారితోటలో గల సచివాలయాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. సిబ్బంది ఏ ఏ విధులకు వెళ్లారో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సేవలు, పథకాల అమలు గురించి ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే.అనూషతో కలిసి బృందావనం ప్రాంతంలో వీధులు, డ్రైనేజీ కాలవలను పరిశీలించారు. వీధుల్లో చెత్తను ఏరోజుకారోజు తొలగించాలని అధికారులకు సూచించారు. ఖాళీ ప్లాట్లలో అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు. ప్లాట్ల యజమానులతో మాట్లాడి పిచ్చి మొక్కలు తొలగించాలని కమిషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పార్టీ నాయకులు చనమాల శ్రీధర్, శ్యామ్, యన్.లక్ష్మణరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు టివిసి చారిటర్బుల్ ట్రస్ట్ సాయం

.కడియం ప్రతినిధి,వై.నరేష్ ఆపదలో ఆదుకోవడాన్ని మించిన ఆత్మ సంతృప్తి మరొకటి లేదని టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. మండలంలోని దోసాలమ్మ కాలనీలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో యాల్లంశెట్టి సముద్రుడు , లక్ష్మి లకు చెందిన ఇల్లు పూర్తిగా కాలి, కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న టీవీసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు.10 వేలు రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం, దుప్పట్లు, కొత్త బట్టలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో తాడాల కృష్ణ కుమార్, కొత్తపల్లి శివాజీ, సాపిరెడ్డి కామేష్, చిరుకూరి రామకృష్ణ, గణేశుల చక్రవర్తి, మార్గాని బలరాం, తూపాటి వరాలు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### -అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం




కందుకూరు, :కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిటైర్డ్ ఉద్యోగి ఒకరు, సీటులో కూర్చుని దర్జాగా విధులు నిర్వహిస్తుండడాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గమనించారు. ప్రైవేటు వ్యక్తి ఇక్కడ ఎలా పనిచేస్తున్నారు ? ఎవరు పర్మిషన్ ఇచ్చారు ? ఇంత జరుగుతుంటే మీరేం చేస్తున్నారు ? ఏం తమాషా చేస్తున్నారా ?... అంటూ సబ్ రిజిస్ట్రార్ రామకోటయ్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ప్రైవేటు వ్యక్తులు లోపలికి వస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా, అదనంగా ఏమైనా డబ్బులు వసూలు చేస్తున్నారా అని... అక్కడున్న పలువురిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశ్నించారు. తమ దగ్గరనుంచి అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బందితో ఎమ్మెల్యే ప్రత్యేకంగా మాట్లాడారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి దగ్గర అదనంగా ఒక్క రూపాయి వసూలు చేసినా ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతిపై ప్రజల నుంచి ఇటీవల ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. ఇకనుంచైనా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారిని హెచ్చరించారు.



# ఏడు శనివారాల వెంకన్న వైభవం విశ్వవ్యాప్తం.

**-- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**





కొత్తపేట (వాడపల్లి), కోనసీమ తిరుమల శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ వైభవం విశ్వవ్యాప్తం కాబోతుందని, తిరుమల తరువాత తిరుమలలా అభివృద్ధి సాధిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆయన ఎంపీ గంటి హరీష్ మధుర్ తో కల్సి వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ఎంపీ హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఏపీ బిల్డింగ్ అడ్వైసరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య,ఆకుల రామకృష్ణ, యువనాయకులు బండారు సంజీవ్ తదితర నాయకులతో కల్సి పాల్గొన్నారు. 19 మంది పాలకమండలి కార్యవర్గంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా ముదునూరి వెంకటరాజు, సభ్యులుగా చలుమూరి రాంబాబు(ఆచంట), గంగవరపు పద్మావతి (ఒంగోలు), కాసా చాముండేశ్వరి(కేతరాజుపల్లి), కొల్లుబోయిన శ్రీనివాసరావు (పెద్దాపురం), పెండెం కుమారి (ర్యాలి), పెండ్యాల భవాని (పాలకొల్లు), సలాది నాగేశ్వరరావు (పెదపళ్ల), సరళ సరిత (మోడేకుర్రు), ఏపుగంటి విజయ కుమారి (వాడపల్లి), చింతపల్లి సత్యనారాయణ (మోడుకుర్రు), తమ్మన సాయి ప్రసాద్ (కొత్తపేట), ఎల్లమల్లి చంద్రకుమారి (కొత్తపేట), కొండపల్లి రామచంద్రరావు (తెలంగాణ), శిష్టా సూర్య కుటుంబరావు (ఆత్రేయపురం), దళపర్తి శ్రీ లక్ష్మి (కృష్ణా జిల్లా పామర్రు), గోసాల అప్పలనరస (పాయకరావుపేట) ఆలయ ఎక్సఆఫీసియోగా వాడపల్లి సుందర శేషవతారం (వాడపల్లి) ప్రత్యేక ఆహ్వానితులుగా మసకపల్లి త్రిమూర్తులు (వానపల్లి) చేత దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలకమండలికి ఎమ్మెల్యే బండారు శు భాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు కొత్తపేట నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన వాడపల్లి పాలకవర్గం నియామకం ఈనాడు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించింది అంటేనే ఆలయ వైభవం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పాలకవర్గ చైర్మన్ గా ముదునూరి వెంకటరాజును నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒప్పుకుని వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారని, అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. అనంతరం సెల్ఫీ పాయింట్ గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్థూపాన్ని ప్రారంభించారు. రూ.80 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏపీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ ను ప్రారంభించారు. రూ.20 లక్షలతో నిర్మించిన జలప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు.రూ.9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా వాడపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంధించి శిక్షణ కార్యక్రమం



వలేటివారిపాలెం : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని బిఎల్వో లు, బూట్ లెవెల్ అధికారులకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్వో నయిమ్ అహ్మద్ మాట్లాడుతూ చనిపోయిన వారి ఓట్లను గుర్తించి తొలగించాలని అన్నారు. అర్హులైన ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాదు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రకాశం జిల్లాలో కలిసిపోయాం ఇదిగో కొత్త నోటిఫికేషన్




కందుకూరు, :కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. తాజా పునర్విభజన అనంతరం జిల్లాలు, నియోజకవర్గాల సరిహద్దులను ప్రకటించింది. గతంలో ఉన్నట్లుగానే కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాలతో కూడిన కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో భాగమైంది కందుకూరు రెవెన్యూ డివిజన్ లో ఈ 5 మండలాలతో పాటు... కొండపి నియోజకవర్గం లోని పొన్నలూరు, మర్రిపూడి మండలాలను కొత్తగా చేర్చారు. ఈ సందర్భంలో... రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హర్షిస్తూ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఇతర నాయకులకు కందుకూరు నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు



Provisional notification issued

| Sl. No. | Name of the District | Provisional Notification issued |
|---|---|---|
| 8 | SPSR Nellore | 1. Shifting of (5) mandals of Kandukuru Revenue division to Prakasam district<br>2. Remaining (2) mandals in Kandukuru division i.e. Varikuntapadu and Kondapuram to be merged in Kavali Revenue Division of SPSR Nellore district.<br>3. Retention of Kaluvoy in Atmakur Revenue Division and Rapur, Sydapuram mandals in Nellore Revenue Division of SPSR Nellore district. |



## టీడీపీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, :కందుకూరు పట్టణంలోని 31 మరియు 32 వార్డు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను.... కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , టిడిపి కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, 31 వ వార్డు టిడిపి అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, 32వ వార్డు టిడిపి అధ్యక్షుడు నల్లూరి సూర్యనారాయణ పార్టీ నాయకులు బెజవాడ ప్రసాద్, ముప్పవరపు వేణు, గుర్రం మధు, భవనాసి వెంకటేశ్వర్లు, నల్లమోతు రవీంద్రబాబు, గుమ్మా శివ, నాదెండ్ల మధు, పులి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఏగూరు చంద్రశేఖర్





కావలి, ;కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఏగూరి చంద్రశేఖర్ సోమవారం కావలి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యేకి ఏగూరి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకు సముచిత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘామాదీ కావలి లో "రాధా రామ్" సినిమా షూటింగ్



కావలి, కావలి పట్టణం లో కచ్చేరిమిట్ట లోని సిరాజ్ మొగల్ బేగ్ గారి నివాసం లో నిడిముసలి అనసూయమ్మ సమర్పణ లో సన్ సోర్స్ స్టూడియో సమర్పణలో కాంతి కుమార్ స్వీయ దర్శకత్వంలో మరియు హీరోగా నటిస్తున్న చిత్రం "రాధా రామ్".ఈచిత్రంలో పల్సర్ ఫేం రమ్యారాజ్ నయెనిక హీరోయిన్లు గా నటిస్తున్నారుడ ఈ చిత్రం మొదటి షెడ్యూల్ హైదరాబాదులో పూర్తి చేయడం జరిగింది. రెండవ షెడ్యూల్ నెల్లూరు పట్టణంలో పూర్తి చేయడం జరిగింది.మూడవ షెడ్యూల్ ఈరోజు కావలిలో విజయవంతంగా ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మెగల్ సిరాజ్ బేగ్ గృహములో మరియు ఆనంద్ హస్పిటల్ లో షూటింగ్ పూర్తి చేసారు. చివరి షెడ్యూల్ బుచ్చిరెడ్డిపాలె జనవరి మెదటి వారంలో పూర్తి కానుంది. ఈ చిత్రంలో హీరోగా కాంతి కిరణ్ తండ్రి పాత్రలో ప్రముఖ సినీ నటులు రిటైర్ డెప్యూటి తాసిల్దార్ సిరాజ్ మొగల్ , తల్లి పాత్రలో రంగస్థలం సిని నటి లక్ష్మి అన్నపాత్రలో ప్రముఖ నటులు గూడూరు కిషోర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సి.బి.ఐ వర్సెస్ లవర్ మూవి మరియు మరెన్నో సినిమాలకు పనిచేసిన ఛాయగ్రహకులు సర్వేపల్లి వెంకయ్య ,ఈ చిత్రం నిర్మాణం తన భుజాలపై వేసుకున్న ఆల్ ఇండియా సినీ హీరో సుమన్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఎస్.కె రషీద్ గారూ ఈ చిత్రంకు కోడైరెక్టర్ గా ,మేకప్ ఉమెన్ గా సంజన,మరియు ఇతర సాంకేతికనిపుణులు పని చేసి షూటింగ్ ను దిగ్విజయంగా పూర్తిచేశారు.ఈ షూట్ షూంటింగ్ ప్రారంభంలో రాయపాటిపాటి దిలీప్ క్లాప్ కొట్టారు. ఈ షూటింగ్ కార్యక్రమానికి డావ పాదర్తి నాగరాజు,మరియు పెట్టుగాని రమేష్ పాల్గొన్నారు



# అపురూప వేడుక.. అభాగ్యుల చెంత

**-ఒకే రోజు తండ్రీకూతుళ్ల జన్మదినం**




శ్రీకాళహస్తి ఎ,డిసెంబర్, 29 :నేటి యాంత్రిక జీవనంలో పుట్టినరోజు వేడుకలంటే హోటళ్లు, కేక్‌లు, ఆర్భాటాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. కానీ, శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అన్నలూరు శ్రీకాంత్ మాత్రం తన పుట్టినరోజుతో పాటు తన ముద్దుల కుమార్తె మోనశ్రీ జన్మదినాన్ని అభాగ్యుల చెంత జరుపుకుని ఒక గొప్ప సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. విశేషమేమిటంటే... తండ్రి శ్రీకాంత్, కుమార్తె మోనశ్రీ పుట్టినరోజు ఒకే రోజు కావడంతో, ఈ అరుదైన సందర్భాన్ని ఆదర్శవంతంగా మార్చుకోవాలని అన్నలూరు శ్రీకాంత్, మాధురి దంపతులు నిర్ణయించుకున్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని ఎన్టీఆర్ ఉద్యానవనం సమీపంలో ఉన్న నిరాశ్రయుల ఆశ్రమంలో ఆశ్రమవాసుల మధ్య కేక్ కట్ చేసి ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని వారికి స్వయంగా విందు భోజనం వడ్డించి, వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. అన్నలూరు శ్రీకాంత్ కు ప్రముఖ సంఘం సేవకులు యల్లంపాటి కోటేశ్వరబాబు స్వయానా మామ కావడం విశేషం. అన్నలూరు శ్రీకాంత్ కు యల్లంపాటి కోటేశ్వరబాబు ఆశీస్సులు మెండుగా ఉన్నాయి.

**సేవలోనూ.. ఉపాధిలోనూ మేటి:**

శ్రీకాళహస్తిలో రుచికి, శుచికి మారుపేరుగా నిలిచిన 'సింహపురి దాబా', ఇటీవల ప్రారంభించిన 'బృందావనం రూఫ్ టాప్ రెస్టారెంట్' ద్వారా శ్రీకాంత్ వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేశారు. కేవలం లాభాపేక్షే ధ్యేయం కాకుండా, తన రెండు సంస్థల ద్వారా సుమారు 46 మంది కార్మికులకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తూ ఎన్నో కుటుంబాలకు అన్నదాతగా నిలుస్తున్నారు. వ్యాపారంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ... సామాజిక బాధ్యతను మరువకుండా నిరాశ్రయుల మధ్య జన్మదినం జరుపుకోవడం పట్ల పట్టణ ప్రజలు, సామాజిక వేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆత్మీయ వేడుకల్లో ఆశ్రమ నిర్వాహకులు యువకిషోర్, శ్రీకాంత్-మాధురి దంపతుల బంధుమిత్రులు పాల్గొన్నారు. అభాగ్యుల ఆశీస్సులు అందుకోవడం తమకు లభించిన అతిపెద్ద పుట్టినరోజు బహుమతి అని ఈ సందర్భంగా అన్నలూరు శ్రీకాంత్ భావోద్వేగంతో తెలిపారు.